ntnews.com

నమస్తే తెలంగాణ

ఆదివారం 29 అక్టోబర్ 2023


# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా



మల్లికార్జుననగర్ మెయిన్‌రోడ్డులో ఉల్లిగడ్డలు అమ్ముతున్న వ్యక్తిని ఓటు అడుగుతున్న కాలేరు వెంకటేశ్

**● మల్లికార్జుననగర్‌లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడిగిన కాలేరు వెంకటేశ్**

అంబర్‌పేట, అక్టోబర్ 28 : ఎన్నికల్లో తనకు ఓటు వేసి మరోసారి గెలిపిస్తే అంబర్‌పేట నియోజకవర్గం సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నిత్యం అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని చెప్పారు. శనివారం నియోజకవర్గంలోని బాగ్‌అంబర్‌పేట డివిజన్ మల్లికార్జుననగర్‌లో గల టెంపుల్‌లో పూజలు నిర్వహించి అక్కడ నుంచి తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు బి. రవీందర్ రావు, శ్రీరాములుముదిరాజ్, అఫ్రోజ్‌పటేల్, గూళ్ల యాదగిరిముదిరాజ్, అంజయ్య ముదిరాజ్, మిర్యాల రవీందర్, నరహరి, టి. రమేశ్, పద్మజముదిరాజ్, రజిని, శారద తదితరులతో పాటు వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్‌లోని మల్లికార్జుననగర్, మెయిన్‌రోడ్డు, అన్ని గల్లీలలో ప్రచారాన్ని నిర్వహించారు. కాలేరు వెంకటేశ్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన సౌభాగ్యలక్ష్మి పథకాన్ని ఆయన ప్రతి మహిళలకు వివరించి ఓట్లు అడిగారు. రూ.400లు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను మోదీ రూ.1200లు చేశారని, మళ్లీ సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తారని తెలిపారు. ఇదిలా ఉండగా బస్తీలో ఏ ఇంటికి వెళ్లినా అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు ఇంట్ల నుంచి బయటకు వచ్చి హారతులు పట్టారు. కాలేరు అభ్యర్థనను ఆలకించిన బస్తీల ప్రజలు తప్పకుండా కారు గుర్తుకే ఓటు వేస్తామని హామీ చ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కాడిగె శ్రీనివాస్, స్వామి, రాజేశ్, కనివేట నర్సింగ్‌రావు, దారయోబు, వెంకటరమణ రాజు, కిశోర్, పి. చంద్రశేఖర్‌గౌడ్, టైలర్ ప్రసాద్, శేఖర్, క్రాంతి, బాలరాజు, శ్రీహరి, బాలకృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన బోనం వీరబాబు

బాగ్‌అంబర్‌పేట డివిజన్ మల్లికార్జుననగర్‌కు చెందిన బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నగర కార్యవర్గ సభ్యుడు బోనం వీరబాబు శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మల్లికార్జుననగర్‌కు వచ్చిన సందర్భంగా వీరబాబు పార్టీలో చేరారు. అతనికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరబాబుతో పాటు బస్తీకి చెందిన పెద్దలు వెంకటస్వామి, తిరుపతి, లక్ష్మి, బి. రాజేశ్వర్‌చారి, కె. నారాయణ, యు. శ్యాంసుందర్, దివంగత బీజేపీ నాయకురాలు శాంతమ్మ కుటుంబ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు అఫ్రోజ్‌పటేల్, గూళ్ల యాదగిరిగౌడ్, అంజయ్యముదిరాజ్, కిశోర్, బి.ఆర్. ప్రసాద్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన బోనం వీరబాబుకు గులాబీ కండువా కప్పుతున్న కాలేరు వెంకటేశ్



సాయిబాబా గుడి లేన్‌లో కాలేరు వెంకటేశ్‌కు హారతి ఇస్తున్న మహిళలు



కారు గుర్తును మరవొద్దు అంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు

## బీఆర్‌ఎస్ పార్టీకే పట్టం కట్టాలి..



కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

కాచిగూడ,అక్టోబర్ 28: ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ముస్లింల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాడని బీఆర్‌ఎస్ నాయకుడు, మైనార్టీ కమిషన్ మాజీ డైరెక్టర్ యుసుఫొద్దీన్ అన్నారు. అంబర్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా డివిజన్‌లోని న్యూ ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో శనివారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలే కాలేరు వెంకటేశ్‌ను గెలిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లను కేటాయించడం చారిత్రాత్మకమని వెల్లడించారు. అంబర్‌పేట నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలంటే కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, నాగులు, వినోద్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న అధికారులు

అంబర్‌పేట, అక్టోబర్ 28 : ప్రతి అధికారి నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని సెలక్టోరల్ అధికారులు రజిత, అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించే అధికారుల రెండో విడత శిక్షణ తరగతులు నారాయణగూడలోని రెడ్డి ఉమెన్స్ కళాశాలలో శనివారం జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. ప్రిసైడింగ్ అధికారులు(పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు(ఏపీఓ)లకు కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. నమూనా పోలింగ్‌ను అదే రోజు ఉదయం 5.30కు కనీసం ఇద్దరు ఏజెంట్ల సమక్షంలో పూర్తి చేయాలని, ఏజెంట్లు రాకపోతే 15 నిమిషాలు వేచి చూశాక ప్రిసైడింగ్ అధికారులు ప్రక్రియను పూర్తి చేయొచ్చని తెలిపారు. ఎన్నికకు ముందు రోజు ఈవీఎంలను తీసుకెళ్లి పోలింగ్ రోజు సాయంత్రం స్ట్రాంగ్‌రూముకు అప్పగించే బాధ్యత పీఓలదేనని, పొరపాటు జరిగితే బాధ్యత వహించాల్సిందేనన్నారు. అంధులు ఓటేసే సమయంలో సహాయకుడిగా వచ్చే వ్యక్తికి కూడా 18 ఏళ్లు దాటి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, సర్కిల్ డీఎంసీ మారుతీదివాకర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన పీఓ, ఏపీఓలు

## బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



అంబర్‌పేటలో బీఆర్‌ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్

గోల్నాక, అక్టోబర్ 28 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకూ తీసుకుళ్లేలా కృషి చేయాలని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం చెన్నారెడ్డినగర్ ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో అంబర్‌పేట డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన డివిజన్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి బీఆర్‌ఎస్ నాయకుడు మధుసూదన్‌తో కలసి ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యంగా అంబర్‌పేటలో గత నాలుగున్నరేండ్ల కాలంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధితో పాటు బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి జాఫర్‌తో పాటు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## కాలేరు వెంకటేశ్‌కు మద్దతు తెలిపిన రాంబాబుయాదవ్



కాలేరు వెంకటేశ్‌కు మద్దతు తెలుపుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి. రాంబాబుయాదవ్

అంబర్‌పేట, అక్టోబర్ 28: అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ మద్దతు తెలిపారు. శనివారం కాలేరు వెంకటేశ్‌ను కలిసి పూలబొకే ఇచ్చి మద్దతు పలికారు. అంబర్‌పేటలో కార్మికవర్గం కాలేరు వెంకటేశ్ గెలుపు కోసం పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ సీనియర్ నాయకులు పి.గెల్వయ్య, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్‌టీయూ అధ్యక్షుడు నిరంజన్ పూలే, నల్లకుంట డివిజన్ ప్రెసిడెంట్ మేడి ప్రసాద్, కరుణాకర్‌గౌడ్, నల్గొండ నరేందర్, కొమ్ము వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల భత్రతపై పోలీసుల ఫోకస్..



ప్రేమ్‌నగర్‌లో పోలీసులతో కలసి రూట్‌మార్చ్ చేస్తున్న ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్‌దత్

గోల్నాక, అక్టోబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజల భద్రతపై పోలీసులు దృష్టి సారించారు. ఈ సందర్భంగా శనివారం అంబర్‌పేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ నేతృత్వంలో అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్ నుంచి ప్రేమ్‌నగర్ మీదుగా అలీకేఫ్ చౌరస్తా వరకు పోలీసులు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ రూట్ మార్చ్‌ను ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్ దత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఓటర్లకు భరోసా కల్పించేందుకు పోలీసుల రూట్ మార్చ్ దోహదపడుతోందని ఆయన తెలిపారు.